

# కరెంట్ మీటర్

మీ జోక్.. మీకేనా?

**1** టేస్ట్ అట్లాస్ జూన్ 10న ప్రపంచంలో 50 అత్యుత్తమ బ్రేక్‌ఫాస్ట్ పదార్థాల జాబితా ప్రకటించింది. ఇందులో ఏ భారతీయ వంటకం 18వ స్థానంలో నిలిచింది?

**2** దేశంలో తొలితరం మహిళా పారిశ్రామికవేత్తలకు సంబంధించి '2025 కాండేర్ హురున్ ఇండియా వుమెన్ లీడర్స్' జాబితా విడుదలైంది. ఇందులో ఎవరు అగ్రస్థానం దక్కించుకున్నారు?

**3** ప్రతిష్ఠాత్మక ఫ్రెంచి ఓపెన్ టెన్నిస్ పోటీలు ముగిశాయి. వీటిలో విజేతలుగా నిలిచిన క్రీడాకారులు ఎవరు?

**4** అమెరికాలో రెండో పెద్ద నగరంలో ఇటీవల నిరసనలు వెల్లువెత్తాయి. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వలస విధానానికి వ్యతిరేకంగా ఇవి జరిగాయి. ఏ నగరంలో?

**5** హిందూ మహాసముద్రంలో సుందరమైన ద్వీపదేశం మాల్దీవులు. ఈ దీవులను పర్యాటక గమ్యంగా పరిచయం చేయడానికి ఎవరిని 'గ్లోబల్ టూరిజం అంబాసిడర్' నియమించినట్టు వార్తలు వచ్చాయి?

**6** 'ద డే ఆఫ్ ద జాకల్', 'ద డాగ్స్ ఆఫ్ వార్' లాంటి ప్రజాదరణ పొందిన థ్రిల్లర్ రచనలు చేసిన బ్రిటిష్ నవలా రచయిత జూన్ 9న తన 86వ ఏట మరణించారు. ఆ ప్రసిద్ధ రచయిత ఎవరు?

**7** ఇండియన్ ప్రీమియర్ లీగ్ 18వ ఎడిషన్‌లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్టు విజేతగా నిలిచింది. ఐపీఎల్ ఫైనల్ పోటీల్లో రెండుసార్లు 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా నిలిచిన తొలి ఆటగాడిగా ఎవరు వార్తల్లో నిలిచారు?

**8** ఐక్యరాజ్య సమితికి చెందిన విపత్తు ముప్పు కుదింపు కార్యాలయం 'ససాకవా' పురస్కారం ప్రదానం చేస్తుంది. ఈ ఏడాది ఎంపికైన వారిలో భారత వాతావరణ విభాగం డైరెక్టర్ జనరల్ కూడా ఉన్నారు. ఆయన ఎవరు?

**9** గుజరాత్ రాష్ట్రంలోని ఓ నగరం ప్రపంచంలోనే ఏకైక శాకాహార నగరంగా పేరుగాంచింది. ఇటీవల పర్యాటకులు కూడా మాంసాహార పదార్థాలు తీసుకురావడానికి, తినడానికి అనుమతి నిరాకరించారు. ఆ నగరం ఏది?

**10** ఇటీవల దక్షిణ కొరియా అధ్యక్ష పదవికి ఎన్నికలు జరిగాయి. వీటిలో డెమొక్రాటిక్ పార్టీకి చెందిన ఉదారవాద నాయకుడు గెలుపొందారు. ఆయన పేరేంటి?





## జవాబులు

1. మహారాష్ట్రకు చెందిన మిసాల్ పావ్
2. జోహో కార్పొరేషన్ సహ వ్యవస్థాపకురాలు రాధా వెంబు (రూ. 55,300 కోట్లు)
3. కార్లోస్ అల్కరాజ్ (పురుషులు– స్పెయిన్), కోకో గాఫ్ (స్త్రీలు– అమెరికా)
4. లాస్ ఏంజిలిస్
5. కత్రినా కైఫ్
6. ఫ్రెడరిక్ ఫోర్సిత్
7. ఆర్‌సీబీ బౌలర్ కృనాల్ పాండ్యా
8. మృత్యుంజయ్ మొహాపాత్ర
9. పాలిటానా (ఇక్కడ దాదాపు 900 జైన దేవాలయాలు ఉన్నాయి)
10. లీ జే– మ్యూంగ్